
ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

ఎడిటర్: నాగేంద్ర సంపుటి : 01 । సంచిక : 246 । హైదరాబాద్ 15-12 - 2024 పేజీలు : 4 । వెల రూ.6/-

## ఈనెల 16 సీఎం పర్యటన.. అప్రమత్తమైన అధికారులు..

ఏలూరు: పోలవరం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 16న (సోమవారం) సందర్శించనున్నారు. 2014-19 మధ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు ప్రతి సోమవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించేవారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్, అధికారుల నుంచి సమాచారం తెలుసుకునేవారు. అయితే 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి సీఎంగా పగ్గాలు చేపట్టిన తర్వాత రెండోసారి ఆయన పోలవరానికి వెళ్లనున్నారు.

# జమిలికి ఏపీ ఓకే

## కానీ,2029లోనే ఎన్నికలు



గుంటూరు జమిలీ బిల్లు అమల్లోకి వచ్చినా ఎన్నికలు జరిగేది మాత్రం 2029లోనే అని స్పష్టం చేశారు చంద్రబాబు . ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే తమ మద్దతు ప్రకటించామన్నారు. జమిలీపై అవగాహన లేని వైసీపీ పబ్బం గడుపుకోవటానికి ఏదిపడితే అది మాట్లాడుతోందని మండిపడ్డారు. 2027 లోనే ఎన్నికలొస్తాయని వైసిపి చెప్పుకోవడం వారి అవగాహనా రాహిత్యమని అన్నారు.

## రాజ్యాంగాన్ని చూస్తే వాళ్ల ఆలోచనలు బయటపడతాయి: రాహుల్‌గాంధీ

ఢిల్లీ: రాజ్యాంగంపై ఆరెవఎస్ఎస్ సిద్ధాంత కర్త వీడీ సావర్కర్ గతంలో చేసిన వ్యాఖ్యలను లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మాట్లాడుతూ.. అధికార ఎన్డీయే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు..





జాతీయ స్థాయిలో

## సత్తా చాటిన దక్షిణ మధ్య రైల్వే

విజ్ఞాన్ భవన్‌లో జరిగిన నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే 2024 సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ఆరు జాతీయ ఇంధన సంరక్షణ అవార్డులను అందుకుంది.





## ఎన్టీఆర్ కి భారతరత్న వచ్చేవరకు వదిలిపెట్టం : సీఎం చంద్రబాబు



## ఢిల్లీ నేరాలకూ రాజధానిగా మారింది: అమిత్ షాకు కేజ్రీవాల్ లేఖ

డ్రగ్స్ నేరాలు 350 శాతం పెరిగాయని ఆందోళన

మహిళలపై నేరాలు, హత్యల్లో ఢిల్లీదే మొదటి స్థానమని వ్యాఖ్య

నేరాల కారణంగా రేప్ క్యాపిటల్, క్రైమ్ క్యాపిటల్ అంటున్నారన్న కేజ్రీవాల్‌ఢిల్లీలో పెరుగుతున్న నేరాలపై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకు ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ లేఖ రాశారు.

## రాజ్యాంగాన్ని చూస్తే వాళ్ల ఆలోచనలు బయటపడతాయి: రాహుల్‌గాంధీ

ఢిల్లీ: రాజ్యాంగంపై ఆరెఎస్‌ఎస్ సిద్ధాంత కర్త వీడీ సావర్కర్ గతంలో చేసిన వ్యాఖ్యలను లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మాట్లాడుతూ.. అధికార ఎన్డీయే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాజ్యాంగం, మనుస్మృతి మధ్య వైరుధ్యాన్ని రాహుల్ వివరించారు. మనుస్మృతి సిద్ధాంతాలను అనుసరించి రాజ్యాంగం ఉండాలని సావర్కర్ విశ్వసించారని, కానీ, రాజ్యాంగాన్ని తెరచినప్పుడు అంబేడ్కర్, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూల ఆలోచనలు, వారి మాటలు అందులో కనిపిస్తాయన్నారు.

రాజ్యాంగంపై శుక్రవారం జరిగిన చర్చలో కేంద్ర మంత్రి రిజిజు మాట్లాడుతూ.. చారిత్రక లోపాలను దాచిపెట్టి, అప్పటి కాంగ్రెస్.. రాజ్యాంగ అంశాలను ఎంపిక చేసిందని ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పట్ల కాంగ్రెస్ వ్యవహరించిన తీరును విమర్శిస్తూ శనివారం చర్చను ప్రారంభించారు. దీనిపై రాహుల్ తీవ్రంగా మండిపడ్డారు. "రాజ్యాంగం ఆధునిక భారతావనికి సంబంధించిన ఓ డాక్యుమెంట్. కానీ, ప్రాచీన భారత విలువలూ అందులో ఉన్నాయి. సావర్కర్.. రాజ్యాంగాన్ని విమర్శిస్తే.. మీరు రాజ్యాంగ రక్షణ గురించి మాట్లాడుతున్నారు. మీ ఆత్మబంధువును అవహేళన చేసినట్లు అనిపించడం లేదా?" అని రాహుల్ చురకలంటించారు.

## జమిలీ బిల్లు వచ్చినా ఏపిలో ఎన్నికలు 2029లోనే చంద్రబాబు

గుంటూరు జమిలీ బిల్లు అమల్లోకి వచ్చినా ఎన్నికలు జరిగేది మాత్రం 2029లోనే అని స్పష్టం చేశారు చంద్రబాబు . ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే తమ మద్దతు ప్రకటించామన్నారు. జమిలీపై అవగాహన లేని వైసీపీ పబ్బం గడుపుకోవటానికి ఏదిపడితే అది మాట్లాడుతోందని మండిపడ్డారు. 2027 లోనే ఎన్నికలొస్తాయని వైసిపి చెప్పుకోవడం వారి అవగాహనా రాహిత్యమని అన్నారు.

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన నేటి ఉదయం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ, వైసీపీ నేతల మాటలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయాయన్నారు. వాళ్లు చేసే డ్రామాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతోందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలతో పాటు ప్రతీ చోటా దీనిపై చర్చ జరగాలన్నారు. విజన్ 2020 సాకారమైన తీరు నేటి తరం తెలుసుకోవాలని చెప్పారు. 1996 నాటి ఆంధ్రప్రదేశ్ పరిస్థితులు, 2020 నాటి పరిస్థితులు బేరీజు వేస్తే విప్లవాత్మక మార్పులు అందరి కళ్లకూ కనిపిస్తున్నాయన్నారు. 2047లోనూ ఇదే పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ ఒకరోజు పెట్టి వదిలేసే కార్యక్రమం కాదన్నారు. భవిష్యత్తుతరాల బాగు కోసం చేసే ఈ ప్రయత్నంలో అందరి భాగస్వామ్యం కావాలని అన్నారు. రేపటి తరం భవిష్యత్తు కోసమే ఈ విజన్ 2047 అని స్పష్టం చేశారు. సాగునీటి సంఘాలు, సహకార, ఇతరత్రా ఎన్నికల ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామన్నారు. ఈసారి పెట్టే కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఎన్నో మార్పులు తీసుకొస్తామని.. సుదీర్ఘ సమీక్షలకు తావివ్వకుండా ప్రశ్నలు %–% సమాధానాల రూపంలో దీనిని నిర్వహిస్తామన్నారు. ముందుగానే కలెక్టర్లు, ఎస్పీలకు చర్చించాల్సిన అంశాలపై అజెండా పంపి వాటిపై సమాధానాలు కోరతామని అన్నారు. తద్వారా సమయాన్ని సద్వినియోగం జరగటంతో పాటు మంత్రులు %–% అధికారుల మధ్య ఇంట్రాక్షన్ పెరుగుతుందన్నారు.

ఇది ఇలా ఉంటే బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వాణీ అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరడంపై సీఎం స్పందిస్తూ.. ఆసుపత్రిలో చేరిన అయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. అద్వానితో తనకు దశాబ్దాల కాలం నుంచి అనుబంధం ఉందన్నారు. ఆనాడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అద్వాణీ సహకారం మరువలేనిది అని అన్నారు.

వినతుల స్వీకరణ..

కాగా..పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారు. అనంతరం అందుబాటులో ఉన్న ముఖ్యనేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. సాగునీటి సంఘాలు, సహకార ఎన్నికలు తదితర అంశాలపై చర్చించారు. చంద్రబాబు భేటీలో మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, దేవినేని ఉమా, చినరాజప్ప, అశోక్ బాబు తదితరులు ఉన్నారు.

డోకిపర్రు వెళ్లనున్న చంద్రబాబు

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామాన్ని నేడు సీఎం చంద్రబాబు సందర్శించనున్నారు. గ్రామంలోని శ్రీభూ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో నవమ వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం జరిగే బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ అధినేత, దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు (శనివారం) మధ్యాహ్నం 3.45 గంటలకు ఉండపల్లిలోని తన నివాసం నుంచి హెలికాప్టర్‌లో సీఎం చంద్రబాబు బయలుదేరి 4.00 గంటలకు డోకిపర్రు గ్రామానికి చేరుకుంటారు. హెలిపాడ్ నుంచి రోడ్డు మార్గంలో శ్రీభూ సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి చేరుకుంటారు.

ఆలయ బ్రహ్మోత్సవాల ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం హెలికాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 5.20 గంటలకు విజయవాడ (గన్నవరం) ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గం ద్వారా పోరంకిలోని మురళీ రిసార్ట్స్‌కు చేరుకుంటారు. 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ అక్కడ మీటింగ్‌లో పాల్గొంటారు. అనంతరం 8.30గంటలకు ఉండవల్లిలోని నివాసానికి చేరుకుంటారు.

కాగా, సీఎం హెలికాప్టర్‌లో డోకిపర్రు రానున్న దృష్ట్యా స్థానిక మేఘా సంస్థ ఫార్మ్ హౌస్ ఎదుట పొలాల్లో హెలిపాడ్ నిర్మాణానికి ఎస్పీ, కలెక్టర్ నిన్న పరిశీలించి అనుమతి ఇచ్చారు. దీంతో మేఘా సంస్థ ప్రతినిధులు యుద్ధ ప్రాతిపదికన హెలిపాడ్ నిర్మాణ పనులు చేపట్టారు. చంద్రబాబు పూజలు చేసే ప్రాంతాన్ని ఎస్పీ, కలెక్టర్ పరిశీలించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆలయ ప్రతినిధులకు సూచనలు చేశారు.

## దేశం గర్వపడే క్షణాలివి.. రాజ్యాంగంపై ప్రధాని మోదీ..

రాజ్యంగంపై లోక్‌సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా కీలక కామెంట్స్ చేశారు. ఇవి దేశం గర్వపడే లక్షణాలని పేర్కొన్నారు. 75 ఏళ్ల ప్రజాస్వామ్యాన్ని వేడుకగా చేసుకునే క్షణాలివి అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పండుగను ఘనంగా జరుపుకుంటున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఎందరో మహానుభావులు కలిసి రాజ్యాంగాన్ని రచించారని.. వారందరినీ స్మరించారు. దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిదన్నారు. దేశ అధ్యక్షురాలిగా ఆదివాసీ మహిళ ఎన్నికయ్యారని ప్రధాని చెప్పారు. మహిళలకు అన్ని రంగాల్లో గౌరవం దక్కాలని పిలుపునిచ్చారు ప్రధాని. రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉందన్నారు. భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.భారత రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రాముఖ్యతపై ప్రధాని మోదీ కీలక ప్రసంగం చేశారు. రాజ్యాంగ పండుగను నిర్వహించుకోవడం గర్వకారణం అన్నారు. ఈ 75 సంవత్సరాలు చిరస్మరణీయమైనవని పేర్కొన్నారు. ఇలాంటి కీలక సమయంలో పార్లమెంట్‌లో తాను ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు ప్రధాని మోదీ. ఈ విజయం అసాధారణమైనదిగా పేర్కొన్నారు. స్వాతంత్ర్యం సాధించిన సమయంలో భారతదేశ భవిష్యత్‌పై కలిగిన సందేహాలు, సవాళ్లను అధిగమించి.. భారత రాజ్యాంగం మనలను ఇక్కడి వరకు తీసుకువచ్చిందన్నారు. ఇది నిజంగా అద్భుత విజయం అని.. రాజ్యాంగ నిర్మాతలతో పాటు.. కోట్లాది మంది భారతీయులకు గౌరవ వందనం తెలుపుతున్నానని అన్నారు ప్రధాని మోదీ. భారతదేశం కేవలం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమే కాదని.. వేలాది సంవత్సరాల ప్రజాస్వామ్య సంప్రదాయాల కారణంగా ప్రజాస్వామ్యానికి తల్లిగా నిలిచిందన్నారు.

'ప్రజల మధ్య ఐకమత్యం.. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్ప విధానం. బానిస మనస్తత్వంతో ఉన్నవాళ్లు దేశాభివృద్ధికి ఆటంకం కలిగించారు. కొందరు స్వార్థపరుల వల్ల అనేక కష్టాలు పడ్డాం. మన ఐక్యత దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారు. పేదలకు ఇబ్బంది లేకుండా వన్ నేషన్.. వన్ రేషన్ కార్డు తెచ్చాం.' అని ప్రధాని మోదీ అన్నారు.

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన దక్షిణ మధ్య రైల్వే

విజ్ఞాన్ భవన్‌లో జరిగిన నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే %–% 2024 సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ఆరు జాతీయ ఇంధన సంరక్షణ అవార్డులను అందుకుంది.

కేంద్ర విద్యుత్ శాఖ ఆధ్వర్యంలోని 'బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ' నిర్వహించిన కార్యక్రమంలో%ా% కేంద్ర మంత్రి శ్రీపాద్ వై.నాయక్ ఈ అవార్డులను అందజేశారు. దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ బ్రిజ్ మోహన్ మీనా, రైల్వే చీఫ్ ఎలక్ట్రికల్ జనరల్ ఇంజనీర్ విష్ణుకాంత్, గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ విజయ్ కుమార్ ఈ అవార్డులు అందుకున్నారు.

-హాస్పిటల్స్ విభాగంలో గుంతకల్ డివిజనల్ రైల్వే ఆసుపత్రికి ప్రథమ బహుమతి.

-రైల్వేస్టేషన్ల విభాగంలో రేణిగుంట రైల్వేస్టేషన్‌కు ప్రథమ బహుమతి.


-రైల్వేస్టేషన్ల విభాగంలో జమ్మికుంట రైల్వేస్టేషన్‌కు ద్వితీయ బహుమతి.

-?హాస్పిటల్స్ విభాగంలో లాలా గూడలోని సెంట్రల్ హాస్పిటల్ కు మెరిట్ సర్టిఫికేట్.

-రైల్వే స్టేషన్ల విభాగంలో హైదరాబాద్ రైల్వే స్టేషన్ కు మెరిట్ సర్టిఫికేట్.

-రైల్వే స్టేషన్ల విభాగంలో నిజామాబాద్ రైల్వే స్టేషన్ కు మెరిట్ సర్టిఫికేట్.

## ఈనెల 16 సీఎం పర్యటన.. అప్రమత్తమైన అధికారులు.. విషయం ఏంటంటే..



ఏలూరు: పోలవరం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 16న (సోమవారం) సందర్శించనున్నారు. 2014-19 మధ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు ప్రతి సోమవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించేవారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్, అధికారుల నుంచి సమాచారం తెలుకునేవారు. అయితే 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి సీఎంగా పగ్గాలు చేపట్టిన తర్వాత రెండోసారి ఆయన పోలవరానికి వెళ్లనున్నారు. సీఎం అయ్యాక ఈ ఏడాది జూన్ 17న మొదటిసారి ఆయన ఆ ప్రాజెక్టును సందర్శించారు. కాగా, తాజాగా మరోసారి పోలవరాన్ని చంద్రబాబు పరిశీలించనున్నారు.

అయితే ఈ పర్యటనలో భాగంగా పోలవరం ప్రాజెక్టు గురించి సమగ్ర సమాచారాన్ని అధికారులను అడిగి చంద్రబాబు తెలుసుకోనున్నారు. ముఖ్యంగా డయాఫ్రం వాల్ నిర్మాణం గురించి అధికారులతో మాట్లాడనున్నారు. వచ్చే ఏడాది జనవరి 2 నుంచి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం చేపట్టనున్న నేపథ్యంలో ఇంజినీర్లతో ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. చంద్రబాబు పర్యటన నేపథ్యంలో అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

అధికారులు అప్రమత్తం..

సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా ఏలూరు జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. సీఎం రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులు, నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(ఎంఈఐఎల్) సిబ్బందికి పలు సూచనలు చేశారు. చంద్రబాబు వచ్చిన సమయంలో ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని వారికి ఆదేశాలు జారీ చేశారు. హెలిప్యాడ్ నుంచి చంద్రబాబు పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు. కాన్వాయ్ ట్రయిల్ రన్ నిర్వహించారు. కాగా, సీఎం పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ఏర్పాట్లు చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీలతోపాటు స్థానిక అధికారులు, ఎంఈఐఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీ నేరాలకూ రాజధానిగా మారింది: అమిత్ షాకు కేజ్రీవాల్ లేఖ



డ్రగ్స్ నేరాలు 350 శాతం పెరిగాయని ఆందోళన

మహిళలపై నేరాలు, హత్యల్లో ఢిల్లీదే మొదటి స్థానమని వ్యాఖ్య

నేరాల కారణంగా రేప్ క్యాపిటల్, క్రైమ్ క్యాపిటల్ అంటున్నారన్న కేజ్రీవాల్‌ఢిల్లీలో పెరుగుతున్న నేరాలపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ లేఖ రాశారు. ఢిల్లీ నేరాలకు కూడా రాజధానిగా మారిందని ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలో డ్రగ్స్ నేరాలు 350 శాతం పెరిగాయన్నారు. మహిళలపై నేరాలు, హత్యల్లో ఢిల్లీదే మొదటి స్థానమన్నారు. ఢిల్లీలో బాంబు బెదిరింపులు నిత్యకృత్యంగా మారాయన్నారు.

బాంబు బెదిరింపుల కారణంగా విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారని పేర్కొన్నారు. ఢిల్లీ శాంతిభద్రతలపై తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

శాంతిభద్రతల సమస్యను వివరించేందుకు తనకు అపాయింట్ మెంట్ ఇవ్వాలని కోరారు. భారత్‌లోని మెట్రో నగరాలతో పోలిస్తే ఢిల్లీలోనే అత్యధికంగా నేరాలు జరుగుతున్నాయని విమర్శించారు. నేరాల కారణంగా ఢిల్లీకి 'రేప్ క్యాపిటల్', 'క్రైమ్ క్యాపిటల్' అనే కొత్త పేర్లు వస్తున్నాయన్నారు.

## ఎన్టీఆర్ కి భారతరత్న వచ్చేవరకు వదిలిపెట్టం : సీఎం చంద్రబాబు

విజయవాడలోని పోరంకిలో నిర్వహించిన ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాల్లో పాల్గొన్న చంద్రబాబు 'తారక రామం- అన్నగారి అంతరంగం' పుస్తకాన్ని, అలాగే ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ స్పెషల్ క్యాలెండర్ ను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో కలిసి ఆవిష్కరించారు. 'తారక రామం- అన్నగారి అంతరంగం' పుస్తకంలో ఎన్టీఆర్ సినిమా కెరీర్ విశేషాలు, పలు ఇంటర్వ్యూలో ఆయన చెప్పిన మాటలు, ఆయన గురించి సమాచారాన్ని, ఆయన గురించి ఇతర ప్రముఖులు చెప్పిన మాటలను పొందుపరిచారు.

ఇక ఈ కార్యక్రమంలో సీనియర్ సినీ పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. మోహన్ గోటేటి, బీకే ఈశ్వర్, కె.ఉదయవర్లు, కె.ఉమామహేశ్వరరావు, గౌస్, శాతవాహన, యు.వినాయకరావు, రెంటాల జయదేవ, అనురాధ, రమణమూర్తి తదితర పాత్రికేయులు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా మెమెంటోలు అందుకున్నారు.

మనం చూసిన ఏకైక యుగ పురుషుడు ఎన్టీఆర్..

అనంతరం మాట్లాడిని సీఎం చంద్రబాబు%ా% మనం చూసిన ఏకైక యుగ పురుషుడు నందమూరి తారక రామారావు అన్నారు. గత ఏడాది మొత్తం ఎన్టీఆర్ శత జయంతి జరుపుకున్నాం. ఇప్పుడు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం జరుపుకుంటున్నాం అని అన్నారు. 75 సంవత్సరాల ఎన్టీఆర్ వజ్రోత్సవ వేడుక.. ఇది ఒక అపూర్వ ఘట్టం. తెలుగు జాతి ఆత్మగౌరవం, పౌరుషం అనగానే గుర్తుకు వచ్చే మొదటి నాయకులు నందమూరి తారక రామారావు.నాకు ఏ ఇజాలు లేవు.. ఉన్నది ఒకటే అది హ్యూమనిజం అని ఆనాడే తెలిపిన వ్యక్తి ఎన్టీఆర్. ఇప్పుడు ఒక సినిమా 3 ఏళ్ళు పడుతుంది.. కానీ, ఎన్టీఆర్ మాత్రం సంవత్సరానికి 10-15 సినిమాలు నటించేవారు! ఎన్టీఆర్ ఏ పాత్ర పోషించిన అందులో జీవించేవారు. భారతదేశ సినీ చరిత్రలో ఎన్టీఆర్ లా విభిన్న పాత్రలు పోషించిన నటులు ఎక్కడా ఉండరు.

%ఎన్టీఆర్ లా పార్టీ పెట్టిన 9 నెలల్లోనే



ముఖ్యమంత్రి కావడం చరిత్రలో ఎక్కడా జరగలేదు.. భవిష్యత్తులో ఎక్కడైనా జరుగుతుందనే నమ్మకం లేదు. దేశంలో మొట్టమొదటిసారి రాజకీయాల్లో మహిళలకు రిజర్వేషన్లు పెట్టిన వ్యక్తి నందమూరి తారక రామారావు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడం అనేది ఆయన్ని గౌరవించడం కాదు.. దేశాన్ని గౌరవించుకోవడం.. జాతిని గౌరవించడం%ా% ఎన్టీఆర్‌కు భారతరత్న వచ్చే వరకు కచ్చితంగా వదిలిపెట్టం.. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇచ్చే వరకు పోరాడి సాధిస్తాం అని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## నంద్యాల రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారంపై గుర్తు తెలియని వ్యక్తి మృతి

నంద్యాల క్రైం, డిసెంబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):



నంద్యాల రైల్వే స్టేషన్ రెండవ ప్లాట్ ఫారం పై ఒక గుర్తు తెలియని సుమారు 60 సం.ల వయస్సు గల వ్యక్తి శనివారం ఉదయం మృతి చెందాడు. అతని వద్ద ఎలాంటి ఆధారాలు లభించినందున పేరు, ఊరు లాంటి వివరాలు తెలియరాలేదు. మృతుడు తెలుపు రంగు దానిపై ఎరుపు, నీలం లైన్స్ గల నిండు చేతుల చొక్కా, అన్నీ రంగులు కలిసిన లుంగీ ధరించి ఉన్నాడు. మృతుని పక్కన లేథర్ చెప్పులు ఉన్నవి. మృతుడు సుమారు 5.6 అడుగుల మేర ఎత్తు ఉండి, చామనఛాయా రంగు కలిగి ఉన్నాడు. నంద్యాల జి.ఆర్.పి.ఎస్. ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వారు నంద్యాల రైల్వే పోలీస్ వారిని సంప్రదించగలరని ఎస్ఐ కోరారు. వివరాలు తెలిసిన యెడల నంద్యాల జి.ఆర్.పి.ఎస్ ఎస్ఐ అబ్దుల్ జలీల్ 9440627653, హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్ 9490081633 నెంబర్లుకు ఫోన్ చేయవలసినదిగా వారు పేర్కొన్నారు.

## ఏకగ్రీవంగా వెలుగోడు మండల నీటి సంఘాల చైర్మన్లు మెంబర్లు,



వెలుగోడు డిసెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్

వెలుగోడు మండలంలో శనివారం జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో సంఘాల చైర్మన్లు మరియు టి సి మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వెలుగోడు ఒకటి నీటి సంఘానికి నాగ శేఖర్ చైర్మన్గా ఉపాధ్యక్షులుగా రోడ్డ నాగరాజు, వెలుగోడు 2 చైర్మన్గా ఉదారు వెంకటేశ్వర్ రెడ్డి వైస్ చైర్మన్ గా మహేంద్ర నాథ్ రెడ్డి, వెలుగోడు మూడు చైర్మన్ గా మద్దెల శివ శంకర్ రెడ్డి వైస్ చైర్మన్ గా చిన్న సత్యాలు. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మోత్కూరు ఒకటి ఎం ప్రభాకర్ రెడ్డి చైర్మన్గా కులాయి స్వామి వైస్ చైర్మన్ గా మోత్కూరు రెండు బ్రహ్మానంద రెడ్డి చైర్మన్గా రామ్ పుల్లారెడ్డి వైస్ చైర్మన్గాఎన్నికయ్యారు.వేల్పనూరు కే సి కెనాల్ చైర్మన్గా రామలింగారెడ్డి వైస్ చైర్మన్గా శ్రీరాములు, కేసి కెనాల్ రెండు చైర్మన్గా ఆదినారాయణ రెడ్డి వైస్ చైర్మన్ గా పల్లె రామకృష్ణారెడ్డి ఏకగ్రీవంగాఎన్నికయ్యారు.వెలుగోడు రామసముద్రం చైర్మన్గా శ్రీ రెడ్డి శ్రీనివాసరెడ్డి వైస్ చైర్మన్ గా జూటూరు శ్రీనివాసులు, వెలుగోడు ఈదుల సముద్రం ట్యాంక్ చైర్మన్ గా తెలుగు శ్రీనివాసులు వైస్ చైర్మన్గా గని అబ్దుల్ ఖదీర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తెలుగు గంగ వీరసముద్రం ట్యాంక్ చైర్మన్ గా సు ద్ధమల్ల రామకృష్ణ వైస్ చైర్మన్ గా సంఘ బోయిన శ్రీనివాసులు, మోత్కూరు చెవిటి మల్లమ్మ ట్యాంక్ చైర్మన్ గా పెద్దరాజు వైస్ చైర్మన్గా పోతం విష్ణువర్ధన్ రెడ్డి ఏకగ్రీవంగాఎన్నికయ్యారు.అదేవిధంగా మొత్తం 120 మంది టీసీలు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక ప్రక్రియ ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిగాయని మండల తాసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు.

## మహానంది మండలంలో తొమ్మిది నీటి సంఘాలు ఏకగ్రీవం

మహానంది,డిసెంబర్ 14,(రిపబ్లిక్ న్యూస్)

మహానంది మండలంలోని 9 నీటి సంఘాలకు జరిగిన ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. చెరువులకు సంబంధించి గోపవరం భైరవాణి చెరువుకు కశెట్టి శ్రీనివాసులు ఉప చైర్మన్ గంగసాని వెంకట్ రెడ్డి, బసాపురం చెరువు చైర్మన్ మంటినూనె అమీర్ భాష, ఉప చైర్మన్ గా తోట వెంకటసుబ్బయ్య, అంకిరెడ్డి చెరువు చైర్మన్ నల్లోల సర్వ పుల్లయ్య ఉప చైర్మన్ భాస్కర్ రెడ్డి, తమడ పల్లె ఇంజవాని చెరువు మల్కి రెడ్డి మహేశ్వర్ రెడ్డి ఉప చైర్మన్ గా దేవరశెట్టి సుబ్బయ్య ఎన్నిక కాగా తెలుగు గంగా తొమ్మిదో బ్లాక్ సంబంధించి చైర్మన్ గా గుద్దేటి నాగరాజు, ఉప చైర్మన్గా దూదేకుల శివ మౌలాలి, 10వ బ్లాక్ చైర్మన్ కొండ పోయిన వెంకటేశ్వర్లు ఉప చైర్మన్ నీళ్ల రామకృష్ణ 15 హరిప్రసాద్ రెడ్డి 18 చింతల క్రాంతి కుమార్, ఉప చైర్మన్ గా నంద్యాల వీరశేఖర్ 19 సి అశోక్ కుమార్ రెడ్డి ఉప చైర్మన్ డి మహేశ్వర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల తహసిల్దార్ రమాదేవి, , మండల ఏఈఓ నాగేశ్వర్ రెడ్డి ఆర్ ఐ సుబ్బారావు తెలిపారు.

# పాములపాడు మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలలో నాలుగు సంఘాలు కూడా ఏకగ్రీవం







హాలో ఎర్రగుడూరు టిడిపి నాయకులు హరినాథ్ రెడ్డి, టిసి.నాగిరెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

### ప్రసాదరావు (కెసికెనాల్ డి ఈ ఈ).

పాములపాడు మండలంలోని, నాలుగు సాగునీటి సంఘాలు వాడాల, మద్దూరు, వేంపెంట, పాములపాడు లకు టీసీలను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, వాళ్ళందరూ కలిసి చైర్మన్, వైస్ చైర్మన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు కేసి.కెనాల్ డీఈఈ ఎన్.ప్రసాదరావు తెలియజేశారు. రుద్రవరం టీసీలు జాల.భాస్కర్, బాబుసా లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పాములపాడు సాగునీటి సంఘానికి సంబంధించి 12 మంది టీసీ లను ఏకగ్రీవంగా ఎన్నుకోగా వాళ్ళందరూ కలిసి చైర్మన్ గా తుమ్మలూరు పి.చిన్న గోకారి, వైస్ చైర్మన్ గా పాములపాడు కురువ. వెంకటేశ్వర్లు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరందరికీ డిక్లరేషన్ ఫారాలను అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్- ఎం.గాయత్రి అందించడం జరిగింది. ఏ నాలుగు సాగునీటి సంఘాల ఎన్నికలకు ఆత్మకు రూలర్ సిఐ ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు లు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు, వీఆర్వోలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, గ్రామ సేవకులు,

## వేంపెంట భారీ సాగునీటి సంఘానికి జరిగిన ఎన్నికలలో 12 టీసీలను, చైర్మన్, వైస్ చైర్మన్ లను ఏకగ్రీవం చేయడానికి కృషిచేసిన అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు

పాములపాడు డిసెంబర్ 14 (రిపబ్లిక్ న్యూస్):-

పాములపాడు మండలంలోని, వేంపెంట భారీ సాగునీటి సంఘానికి జరిగిన ఎన్నికలలో అంతర్జాతీయ సమాజ సేవకుడు %ఢ% తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు పాల్గొని, రైతులతో 12 టీసీలను ఏకగ్రీవంగా ఎన్నుకొని, వారందరితో చైర్మన్, వైస్ చైర్మన్ లను ఎన్నుకోవడానికి కృషి చేయడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన వారందరికీ అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ ఫణీశ్వర్ రెడ్డి డిక్లరేషన్ ఫారాలను ఇవ్వడం జరిగింది. ఈరోజు జరిగినటువంటి వేంపెంట సాగునీటి సంఘం ఎన్నికలలో కె.బానకచర్ల,పి.బానకచర్ల, భానుముక్కుల,గుంతకందాల, వేంపెంట గ్రామాల సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల్లో పాల్గొన్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు తెలియజేశారు. వేంపెంట గ్రామానికి వచ్చి, ఈ ఎన్నికలలో పాల్గొని, కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని పెంపొందించి, ఎన్నికల ప్రక్రియను ఏకగ్రీవంగా దిగ్విజయంగా పూర్తి చేసిన అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావును అధికారులు, ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అభినందించారు. తదుపరి ఆయన వేంపెంట సాగునీటి సంఘానికి చైర్మన్ గా ఆల్ఫ్రెడ్ మరియు వైస్ చైర్మన్ గా లక్ష్మీశ్వరుడు లను ఏకగ్రీవంగా గెలిపించి, అభినందించారు. ఈ ఎన్నికల ప్రక్రియను కేసీ.కెనాల్ డీఈఈ- ఎన్.ప్రసాద్ రావు, కేసీ. కెనాల్ ఏఈఈ శ్రీనివాస నాయక్ లు పరివేక్షించారు.
ఈ ఎన్నికలకు ఆత్మకూరు రూలర్ సిఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ ఎన్నికలలో విఆర్వోలు, సచివాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, గ్రామ సేవకులు విధులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంఘంలోని గ్రామాల రైతులు, వేంపెంట గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## నంద్యాల లో కిసాన్ మేళా "



నంద్యాల డిసెంబర్ 15 ( రిపబ్లిక్ న్యూస్):

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం" ఆధ్వర్యంలో 18.12.2024 న ప్రా%శీ%తీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నంద్యాల లో " కిసాన్ మేళా'ను నిర్వహిస్తున్న సందర్భంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, ఏ.డి.ఆర్ సమావేశ భవనం నందు "ప్రెస్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.

లిఈ సమావేశంలో సహ పరిశోధన సంచాలకులు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం డాక్టర్ జాన్సన్ మాట్లాడుతూ:

'కిసాన్ మేళ' కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అచ్చెన్నాయుడు , సభా ద్యక్షులుగా పయ్యావుల కేశవ్ , విశిష్ట అతిథులుగా ఎన్.ఎం.డి. ఫరూక్ , బి.సి. జనార్ధన్ రెడ్డి , టి. జి. భరత్, బైరెడ్డి శబరి పాల్గొంటున్నారని డాక్టర్ ఎం జాన్సన్ సహ పరిశోధన సంచాలకులు తెలియ జేసారు .ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల కోసం వ్యవసాయ ప్రదర్శన ను వ్యవసాయ అనుబంధ శాఖలు కలసి నిర్వహిస్తున్నట్లు, అలాగే విత్తన, పురుగు మందులు, ఎరువులు మరియు వ్యవ సాయ పనిముట్లు, డ్రోన్లు, ట్రాక్టర్స్ కంపెని వారు కలసి '70' స్టాల్స్ ను ఏర్పాటు చేస్తు న్నారని, "సేంద్రీయ వ్యవసాయం మరిము ప్రకృతి వ్యవసాయం" ప్రదర్శనను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ కార్యక్రమంలో రైతులు 1500 మంది విద్యార్థులు : 300 మంది, ఎన్. జి. ఓ లు, ఎఫ్. పి. వి లు, మరియు నాలుగు జిల్లాల నుండి (నంద్యాల, కర్నూలు అనంతపూర్ పుట్టపర్తి) కె.వి.కె. శాస్త్రవేత్తలు, డాట్ సెంటర్స్ శాస్త్రవేత్తలు పాల్గొంటున్నట్లు తెలియజేశారు. లికావున రైతులు తే 18.12.2024 ది న జరగబోవు "కిసాన్ మేళా" , వ్యవసాయ ప్రదర్శన ను సద్వి నియోగం చేసుకొని వ్యవసాయ పరిజ్ఞానాన్ని మరియు ఆధునిక వ్యవసాయ సాంకేతిక లో రైతులు అవగాహన కల్పించుకొని ఈ "కిసాన్ మేళా" ను విజయ వంతం చేయాలని డా. ఎం జాన్సన్, సహ పరిశోధన సంచాలకులు, ఆర్.ఎ.ఆర్. ఎస్. నంద్యాల రైతులను మరియు వ్యవసాయ అనుబంధ శాఖలను కోరారు.

# దొంగతనం చేసిన ముద్దాయి అరెస్ట్..





## రూ.1,45,000/- విలువగల సొత్తు రికవరీ

నంద్యాల క్రైం, డిసెంబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):

జిల్లా పరిధిలోనీ ఆత్మకూర్ కోవెలకుంట్ల గ్రామం, మండలం ప్రస్తుత నివాసం స్వరాజ్ నగర్ చెందిన ఆదిలక్ష్మి ఫిర్యాదు చేశారు. ఏడవ తేదీ 12-24 ఫిర్యాది సాయంత్రం తమ ఇంటికి తాళం వేసి సొంత పని నిమిత్తం బెంగళూరుకు వెళ్ళినారని,తిరిగి 09.12.2024 వ తేదీన ఇంటికి వచ్చి చూడగా తమ ఇంటికి తాళం తీసి ఉన్నదని తమ ఇంటి బీరువలోని బంగారు ఆభరణాలు, ఇంటి బయట పార్క్ చేసిన స్కూటీ కూడా దొంగిలించడం జరిగిందని ఫిర్యాదు చేశారు. సదరు ఫిర్యాదు మేరకు ఆత్మకూర్ ఎస్సై అయిన %వా%. హుస్సైన్ బాష గారు ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో ఎస్సై నంద్యాల జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు, ఆత్మకూర్ డిఎస్పి, సీఐ ఉత్తర్వుల మేరకు సాక్షులను విచారించి సీసీ కెమెరా సహాయంతో ముద్దాయిని గుర్తించి శనివారం మద్యాహ్నం 12.30 గంటలకు పై కేసులో ముద్దాయి అయిన షేక్ ఖాదర్ బాషను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరిగింది.

### స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు

బంగారు ఉంగరాలు 1.75 గ్రాములు, రెండు జతల బంగారు కమ్మలు సుమారు 10 గ్రాములు, ఒక బంగారు చైను 10 గ్రాములు, ఒక జత వెండి పట్టీలు 10 తులాలు, డెస్టినీ స్కూటీ స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీటి మొత్తం విలువ సుమారు 1,45,000/- రూపాయలు ఉంటుందని అంచన.ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరచిన ఇన్స్పెక్టర్ రాముని, ఎస్సైలు హుస్సేన్ బాషా, వెంకట నారాయణ, సహకరించిన సిబ్బంది ఏఎస్ఐ సంజీవుడు, హెడ్ కానిస్టేబుల్ %-% శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు బాలకృష్ణ, మౌలాలి, లక్ష్మణ్, మదార్ సాహెబ్, శివరాముడు, రవి కుమార్ లను ఆత్మకూర్ డిఎస్పి రామాంజి నాయక్ అభినందించారు.

# సాగు నీటి సంఘాలు ఏకగ్రీవం

బండి ఆత్మకూరు:- బండి ఆత్మకూరు మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలు ఏక పక్షంగా జరిగాయి. శనివారం నిర్వహించిన సాగు నీటి సంఘం ఎన్నికలు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి. కాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాగునీటి సంఘం ఎన్నికలను బహిష్కరించడంతో మండలంలోని 11 చెరువులకు తెలుగుదేశం పార్టీ సాగునీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష, టిసి మెంబర్లను ఏకగ్రీవంగా సొంతం చేసుకుంది. ఉదయం 7 గంటల నుంచి ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. ఈ క్రమంలో అధికార పార్టీకి చెందిన అభ్యర్థులను ముందుగానే నియమించడంతో వారు నామినేషన్ దాఖలు చేశారు. ఆ తర్వాత ఎలాంటి నామినేషన్ దాఖలు కాక పోవడంతో ఎన్నికల అధికారులు వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన టిసి మెంబర్లు వైస్ చైర్మన్ ఎన్నుకున్నారు. ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్ష, మెంబర్లకు ఎన్నికల అధికారులు డిక్లరేషన్ ఫామ్ అందజేశారు.



చెరువు సంఘం అధ్యక్షులు

సంత జుటూర్ చందనపు చెరువు చైర్మన్ భూమా రామ లింగా రెడ్డి, పెద్ద దేవలాపురం ఎఱ్ర చెరువు చైర్మన్గా అరేలి కొట్టం నాగ లక్ష్మమ్మ, చిన్న దేవలాపురం తుమ్మల చెరువు చైర్మన్ గా లింగం పల్లె వెంకటేశ్వర్లు, నారాయణపురం బ్రాహ్మణ చెరువు చైర్మన్ గా పాల శంకర్, అదే గ్రామంలోని కొత్త చెరువు అధ్యక్షుడిగా యండూరు నారాయణ, జీసీ పాలెం నెమళ్ళ కుంట చెరువు అధ్యక్షుడిగా పులిచర్ల వెంకట సుబ్బయ్య, లింగా పురం కొత్త చెరువు అధ్యక్షుడిగా నంద్యాల రామకృష్ణ రెడ్డి, జీ సి పాలెం పోత చెరువు అధ్యక్షుడిగా షేక్ బాబు, కడ మల కాల్వ ప్రేమ చెరువు అధ్యక్షురాలిగా చాకలి కలావతమ్మ, బండి ఆత్మకూరు చిన్న చెరువు అధ్యక్షుడిగా బైరెడ్డి సుధాకర్ రెడ్డి, సింగవరం ఆముదాల చెరువు అధ్యక్షుడిగా భూమా బాల్ రెడ్డిలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.

తెలుగు గంగ ఆయకట్టు అధ్యక్షుల వివరాలు

బండి ఆత్మకూరు మండలంలో తెలుగు గంగ అయకట్టు కింద 7 నుంచి 14 సాగు నీటి వినియోగ దారుల సంఘాలు ఉన్నాయి. వీటిలో 7వ సంఘం చైర్మన్ గా పెద్ద దేవాళాపురం గ్రామానికి చెందిన పెద్ద బాలన్న నాయక్, 8వ సంఘం చైర్మన్ గా సంత జుటూర్ గ్రామానికి చెందిన ముమ్మడి నాగశేష రెడ్డి, 9వ సంఘం చైర్మన్ గా నారాయణాపురం గ్రామానికి చెందిన కంచర్ల మనోహర్ చౌదరి, 10వ సంఘం చైర్మన్ గా జీసి పాలెం గ్రామానికి చెందిన కూసు లింగేశ్వర రావు, 11వ సంఘం చైర్మన్ గా సోమయాజుల పల్లె గ్రామానికి చెందిన అల్లె ఈశ్వర్ రెడ్డి, 12వ సంఘం శింగవరం గ్రామానికి చెందిన షేక్ కలాం, 13 వ సంఘం చైర్మన్ గా ఈర్నపాడు గ్రామానికి చెందిన గాజుల విజయ భాస్కర్, 14వ సంఘం చైర్మన్ గా కడమల కాల్వ గ్రామానికి చెందిన సుబ్బ లక్ష్మయ్యలను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు.

కేసి కెనాల్ అధ్యక్షుల వివరాలు

బండి ఆత్మకూరు మండలంలో కేసి కెనాల్ సాగు నీటి వినియోగ దారుల సంఘాలు 12 నుంచి 19వరకు ఉన్నాయి. వీటిలో 12 వ సంఘం చైర్మన్ గా భోజనం గ్రామానికి చెందిన నర్ల సుజాత, 16 వ సంఘం చైర్మన్ గా కరిమద్దెల గ్రామానికి చెందిన సేగిరెడ్డి రాజేశ్వర రెడ్డి, 18వ సంఘం చైర్మన్ గా బండి ఆత్మకూరు గ్రామానికి చెందిన బైరెడ్డి సుబ్బారెడ్డి, 19 వ సంఘం చైర్మన్ గా ఏ.కోడూరు గ్రామానికి చెందిన దేరెడ్డి హిందు శేఖర్ రెడ్డిలను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. గెలుపొందిన అభ్యర్థులు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్ష, టీసీ మెంబర్లను అభినందించారు. వారి వెంట ఆయా గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానంది ఆలయ దర్శన వేళల్లో మార్పులు

మహానంది డిసెంబర్ 14 ,(రిపబ్లిక్ న్యూస్) మహానంది ఆలయ దర్శన వేళల్లో మార్పులు చేస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఉదయం మహా మంగళ హారతుల సమయం నుంచి రాత్రి 9:30 గంటల వరకు నిర్విరామంగా జరుగుతున్న దర్శన వేళల్లో మార్పులు చేసినట్లు అధికారులు తెలిపారు. మధ్యాహ్నం స్వామివారికి నివేదన తర్వాత 12:30 నుంచి 2 గంటల వరకు దర్శన వేళలో విరామం ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. తిరిగి రెండు గంటల నుంచి మహానందీశ్వర దర్శనం యథావిధిగా ఉంటుందన్నారు.